క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం లాంటిది

స్టేషన్‌ఘన్‌పూర్: సీఎంఆర్ఎఫ్, ఎల్‌ఓసీ పేద ప్రజలకు వరంలాంటిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని సమిలిగొండ గ్రామానికి చెందిన క్లెం ప్రసాద్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో చికిత్స పొందుతుండగా వైద్య ఖర్చుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి బాధిత కుటుంబానికి రూ.2.50 లక్షల ఎల్‌ఓసీని శనివారం హనుమకొండలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ ఎవరికి ఏ సమస్యలున్నా తన దృష్టికి తీసుకు రావాలన్నారు.

రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా

● డీఈ రాంబాబు

పాలకుర్తి: రైతులకు వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు సబ్ స్టేషన్‌లో వ్యాక్యూమ్ సర్క్యూట్ బ్రేకర్ (వీసీబీ)ని ఏర్పాటు చేసినట్లు విద్యుత్ శాఖ డీఈ రాంబాబు తెలిపారు. శనివారం మండలంలోని గూడూరు పరిధిలోని విద్యుత్ సబ్ స్టేషన్‌ను ఆయన సందర్శించి వీసీబీని ప్రారంభించి మాట్లాడారు. రూరల్ ఏఈ సత్తయ్య,సబ్ ఇంజనీర్ రామకృష్ణ, ఫోర్‌మెన్ ఆచారి, లైన్‌మన్ బాలాజీ, లక్ష్మణ్ పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

జనగామ రూరల్: గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని రాజ్యాంగంపై అవగాహన కలిగించేందుకు వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పాఠశాల, కళాశాల విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం , చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. గెలుపొందిన సాన్ మారియా, సెయింట్ పాల్స్, స్కాలర్స్ గ్రామర్ స్కూల్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజు, మంగళంపల్లి రాజు, మహ్మద్ ఇమ్రాన్, బిట్ల చిన్న, కిరణ్, అరుణ్, లక్ష్మణ్, ప్రవీణ్, అంజి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వారకల్యాణం



చిల్పూరు: బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో శనివారం అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యుల వేద మంత్రాల నడుమ స్వామివారికి వార కల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓ భాగం లక్ష్మీప్రసన్న, ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు-కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

28న వేలం..

ఈ నెల 28వ తేదీన ఆలయ ప్రాంగణంలో షీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ లక్ష్మీప్రసన్న, చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు తెలిపారు. వేలం దక్కించుకున్న వారికి ఏప్రిల్ 1వ తేదీ నుంచి 2026 మార్చి 31వ తేదీ వరకు కొబ్బరికాయలు, పూజాసామగ్రి, అంగడిలో పశువుల క్రయ విక్రయాలు, దుకాణాల పన్నుల వసూలు, తలనీలాలు పోగు చేసుకోవడం, భూమి కౌలు చేసుకునే హక్కు ఉంటుందని తెలిపారు.

'గ్రామసభలపై ప్రతిపక్షాల విమర్శలు సరికాదు'

దేవరుప్పుల: ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిష్పక్షపాతంగా అర్హులకు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన గ్రామ సభలపై ప్రతిపక్షాలు విమర్శలు చేయడం సరికాదని టీపీసీసీ సభ్యుడు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణనాయక్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ సాధన పేరిట పదేళ్లపాటు అధికారం చేజిక్కించుకున్న బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి అమలు చేయకుండా నిరంకుశపాలన చేస్తేనే తెలంగాణ ప్రజలు మార్పు కోరారన్నారు. ఈ క్రమంలోనే నిలువనీడ లేని పేదలకు నిర్మించిన డబుల్‌బెడ్రూం ఇళ్లను మాజీ మంత్రి దయాకర్‌రావు డెమోగా చూపించారన్నారు. ఇలాంటి మోసపూరిత విధానాలకు స్వస్తి పలికేలా కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ సభల ద్వారా అర్హులైన పేదలకు ఇళ్లు, రైతు ఆత్మీయత, రేషన్‌కార్డుల వంటివి ఇచ్చేందుకు శ్రీకారం చుడితే బీఆర్ఎస్ రాజకీయ ఉనికి కోసం ప్రజల్ని తప్పుదారి పట్టిస్తుందన్నారు. త్వరలో సాంకేతిక పరిజ్ఞానంతో అనర్హులను గుర్తించి ఇచ్చిన ప్రతి హామీని తూచతప్పకుండా అమలు చేసే దిశలో ప్రభుత్వం పయనిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో క్రీడోత్సవాలు

తరిగొప్పుల: అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం క్రీడోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఏబీవీపీ జిల్లా కన్వీనర్ తోట హృతిక్ మాట్లాడుతూ ఏబీవీపీ దేశవ్యాప్తంగా ఖేలో భారత్ పేరుతో విద్యార్థులు, యువతలో మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ క్రీడోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. హరీశ్, ఉమర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

సాగుకు పనికిరాని భూములు 1,162 ఎకరాలు

● వాటి సర్వే నంబర్లు ఆన్‌లైన్‌లో బ్లాక్

రఘునాథపల్లి: మండలంలో రైతు భరోసా పథకంలో భాగంగా సాగుకు యోగ్యం కాని భూముల లెక్క తేలింది. వ్యవసాయ, రెవిన్యూ అధికారులు చేసిన సర్వేలో పంటలు సాగు చేయని కొండలు, గుట్టలు, క్వారీలు, పౌల్ట్రీ ఫామ్, ఫంక్షన్‌హాళ్లు, వెంచర్లు గల 1,162 ఎకరాలకు రైతుబంధు తీసుకున్నట్లు గుర్తించారు. ఇట్టి భూములను పథకం నుంచి తొలగించేందుకు ప్రజాపాలన గ్రామసభల్లో ఆమోదించి ఆన్‌లైన్‌లో బ్లాక్ చేశారు. గత ప్రభుత్వం ఏడాదికి రెండు సీజన్లను కలిపి ఎకరాకు రూ.10 వేలు రైతుబంధు జమ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం రూ.12 వేలకు పెంచింది. అయితే సాగుకు యోగ్యమైన భూములను మాత్రమే పెట్టుబడి సాయం అందజేస్తామని ప్రకటించింది. దీంతో అధికారులు మండలంలోని



సాగుకు యోగ్యం కాని భూమి

19 రెవిన్యూ గ్రామాల్లో 250 సర్వే నంబర్లలోని 1,162 ఎకరాలు సాగుకుయోగ్యం కానివిగా గుర్తించారు. వాటిలో అశ్వరావుపల్లిలో 63–28 ఎకరాలు, బాంజీపేట 0–14, ఫతేషాపూర్ 1–09, గబ్బెట 48–28, గోవర్ధనగిరి 74–14, కంచనపల్లి 1–30, కన్నాయపల్లి 0–10, కోడూర్ 11–26, కోమల్ల 72.07, కుర్చపల్లి 17–11, మాధారం 0–16, మేకలగట్టు 58–05, శ్రీమన్నారాయణపురం 31–33, నిడిగొండ 60–15, రఘునాథపల్లి 29–10, వెల్ది 9–00, ఖిలాషాపూర్‌లో 682 ఎకరాలు సాగుకు యోగ్యం కాని భూములను గుర్తించారు. అలాగే ఇబ్రహీంపూర్, కల్వలపల్లిలో ఎలాంటి సాగుకు యోగ్యం లేని భూములు లేనట్లు అధికారుల సర్వేలో తేలింది.

31 వరకు దరఖాస్తుల ఆహ్వానం

జనవరి 1 నుంచి కొత్తగా పట్టాదారు పాసుపుస్తకం వచ్చిన రైతులు ఈ నెల 31 వరకు రైతు భరోసా కోసం సంబంధిత ఏఈఓల వద్ద దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి కాకి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. దరఖాస్తుతో పాటు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్ ప్రతులు అందజేయాలని ఆయన సూచించారు.

నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే క్రీడలు

పాలకుర్తి టౌన్: క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే గ్రామీణ క్రీడలను ప్రభుత్వం నిర్వహిస్తుందని ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం పాయం శోభారాణి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో బ్లాక్ స్థాయి క్రీడలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎడవెల్లి సోంమల్లయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కబడ్డీ, షటిల్, పరుగు పందెం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పీడీ మామిండ్ల సోంమల్లు, నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోతు వీరన్ననాయక్, కార్యదర్శి అఖిల్‌నాయక్,ఉపాధ్యాయులు ఓరుగంటి రమేష్, బలరాంనాయక్‌తోపాటు పాల్గొన్నారు.

బీ ఫార్మసీ కళాశాలలో..

జనగామ రూరల్: నెహ్రూ యువజన కేంద్రం ఆధ్వర్యంలో పట్టణంలోని బీ ఫార్మసీ కళాశాల విద్యార్థులకు బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. బాలికలకు కబడ్డీ, రన్నింగ్, షటిల్, బాలురకు వాలీబాల్, రన్నింగ్, షటిల్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.



పాలకుర్తి టౌన్: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న హెచ్ఎం శోభారాణి

ఆలయ అభివృద్ధికి విరాళం

నర్మెట: మండలకేంద్రంలోని కాకతీయుల కాలం నాటి అతిపురాతన శివాలయం శిథిలావస్థకు చేరుకుంది. కాగా, గంగం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలోని అయల కమిటీ రూ. 75 లక్షల అంచనా వ్యయంతో గ్రామస్తులతో కలిసి నిర్మాణ పనులు చేపట్టింది. ఈ క్రమంలో గోపగోని బాలరాజు రూ. 1,01,116 లు, శ్రీశాలివాహన కుమ్మర సంఘం రూ.50,116లు, శ్రీమల్లికార్జున యాదవ సంఘం రూ.50,116లు, నాయిని చంద్ర శేఖర్ (హైదరాబాద్) రూ. 20,116లు, అంబీర్ అమృతరావు (చిట్యాల) రూ.5,016లు, పోగుల బుచ్చిరెడ్డి 1,000 లీటర్ వాటర్ ట్యాంకు శనివారం ఆలయకమిటికీ విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో గంగం పాపిరెడ్డి, గూడ సేనారెడ్డి, కొన్నె సాయిలు, అంజయ్య, తిరుపతి, సిద్దులు, మేకల పెద్దాపురం, నక్కల తిరుపతి, రామకృష్ణ, రవి, గట్టయ్య, రామస్వామి, మహేందర్, పరమేశ్వర్, పాతూరి శేఖర్, బైరగోని ఉపేందర్, కల్లూరి గణేష్, కొండ బాలయ్య, ప్రజ్ఞాపురం శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న బాలరాజు

ఘనంగా ఓటరు దినోత్సవం

సాక్షి నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా జాతీయ ఓటరు దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ రా జ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.



స్టేషన్‌ఘన్‌పూర్: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు



బచ్చన్నపేట: ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, అధికారులు



తరిగొప్పులలో..



లింగాలఘణపురంలో..



పాలకుర్తి టౌన్: మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలి



జీపీ రికార్డులు పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ వెంకట్‌రెడ్డి

బచ్చన్నపేట: గ్రామ పంచాయతీ రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని డీఎల్‌పీఓ వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఆలింపూర్ గ్రామాల్లో ఆయన పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించి జీపీ రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాల్లో పన్నులు వసూలు చేసి జమ, ఖర్చులు జీపీ రికార్డుల్లో తప్పులు లేకుండా రాయాలన్నారు. జీపీ కార్యదర్శి రేవతి, కారోబార్ మురళి, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా సామర్థ్యాన్ని పెంపొందించాలి

ఏఎంఓ శ్రీనివాస్

జఫర్‌గఢ్: విద్యా సామర్థ్యాలను పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఏఎంఓ శ్రీనివాస్ కోరారు. శనివారం మండలంలోని కూనూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల పాత్ర అనే అంశంపై అవగాహన కార్యక్రమంతో పాటు సృజనాత్మక అంశాలపై విద్యార్థులతో ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఎంఓ, సీఎంఓ నరసింహారావు, జీసీడీఓ గౌసియాబేగం హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు సృజనాత్మక రంగాల్లో కూడా రాణించాలన్నారు. హెచ్ఎం రామూర్తి, ఉపాధ్యాయులు సోమయ్య, శ్రీనివాస్, అనిత, తిరుమల దేవి, భీమ్‌రావు, శ్రీదేవి, యాకుబి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



విద్యార్థులతో ఏఎంఓ శ్రీనివాస్ తదితరులు

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

పాలకుర్తి: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని డీఈఓ రమేశ్ అన్నారు. శనివారం మండలంలోని గూడూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో సంజనా కన్‌స్ట్రక్షన్స్ అధినేత కొౌకెర్ల రవీందర్ రావు, ఉపాధ్యాయుడు తీగల రవీందర్‌రావు అందజేసిన క్రీడా దుస్తులను ఆయన విద్యార్థులకు పంపిణీ చేసి మాట్లాడారు. ఎంఈఓ నర్సయ్య, హెచ్ఎం శైలజ, రవికుమార్, ఏపీఓ శ్రీధర్, మాజీ సర్పంచ్ పుల్లయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి పాటుపడాలి

చిల్పూరు/రఘునాథపల్లి/బచ్చన్నపేట: మారుమూల ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పాటుపడాలని వైటెక్స్ సిస్టమ్స్ సంస్థ ప్రతినిధి జొన్నల శ్రీనివాస్ అన్నారు. శనివారం సంస్థ ఆధ్వర్యంలో చిల్పూరు మండలంలోని చిన్నపెండ్యాల ప్రభుత్వ పాఠశాలకు రూ. 6లక్షల విలువైన 6 కంప్యూటర్లు, రఘునాథపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలకు రూ. లక్ష విలువైన వాటర్ ప్యూరిఫయర్, బచ్చన్నపేట మంలంలోని కొడవటూర్ ప్రభుత్వ పాఠశాలకు రూ.60 వేల వాటర్ ఆర్‌ఓ సిస్టమ్‌ను బహూకరించారు. ఆయా కార్యక్రమాల్లో సంస్థ టీంలీడర్ రచ్చ వివేక్, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



చిల్పూరు: సంస్థ ప్రతినిధులతో ఉపాధ్యాయులు

వంతెన రెయిలింగ్‌కు మరమ్మతు



వంతెనకు గ్రిల్స్ ఏర్పాటు చేస్తున్న కార్మికుడు

దేవరుప్పుల: మండల కేంద్రంలోని వాగుపై ఉన్న వంతెన మలుపు వద్ద రెయిలింగ్ లేక పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నా కనీస మరమ్మతుల విషయంలో యంత్రాంగం స్పందించకపోవడంతో ఎట్టకేలకు ఓ దాత శనివారం మరమ్మతులు చేయించి దాతృత్వం చాటుకున్నారు. వంతెన మూలమలుపు వద్ద రెయిలింగ్ (గ్రిల్స్) లేకపోవడంతోపాటు మిషన్‌భగీరథ పైపు వల్ల ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పితే వంతెన పైనుంచి తాటిచెట్టు లోతున పడిపోతున్నారు. ఇలా ఏడాది కాలంగా ఐదారు ప్రమాదాలు చోటుచేసుకున్న క్రమంలో యువకులు తీవ్రగాయాలపాలై తృటిలో ప్రాణపాయం నుంచి బయటపడ్డారు. కాగా, మండల కేంద్రానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి, బీఆర్ఎస్ నాయకుడు ఏల సోమసుందర్ స్పందించి మలుపు వద్ద ఇనుప గ్రిల్స్ వేయించారు.

ఆర్థికసాయం



నర్మెట: మండలకేంద్రానికి చెందిన పిన్నోజు ప్రశాంత్ భార్య సౌజన్య (33) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా, 1998–99 పదో తరగతి పూర్వ విద్యార్థులు (స్నేహితులు) శనివారం స్నేహితుడి కుటంబాన్ని పరామర్శించి రూ. 20 వేల నగదుతో పాటు నిత్యావసర సరుకులను అందజేశారు. చిర్ర మహిపాల్ రెడ్డి , మైలారం శ్రీధర్, ప్రజ్ఞాపురం మల్లేష్, బర్రె సురేందర్, రాజయ్య తదితరులు ఉన్నారు.

వైద్యశిబిరం అభినందనీయం

చిల్పూరు: గ్రామీణ ప్రాంత పేదల కోసం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ భీంశర్మ అన్నారు. మండలంలోని మల్కాపూర్ గ్రామంలో శనివారం కట్ట రవితేజ సమక్షంలో కూరపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జీపీ కార్యాలయంలో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఉచిత వైద్యశిబిరాలు పేదలకు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. శిబిరంలో 300 మందికి డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ కూరపాటి రమేశ్, రాధిక, సుధాకర్, మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, డాక్టర్ కనుకుంట్ల సాంబయ్య, మార్కెట్ డైరెక్టర్ యశ్వంత్‌రెడ్డి, ఎడవెల్లి కృష్ణారెడ్డి, అంచూరి నగేష్, జంగం రవియాదవ్, పోషయ్య, రవి పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



జనగామ రూరల్: స్టడీ మెటీరియల్ అందజేస్తున్న రవీందర్

జనగామ రూరల్: తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల పదో తరగతి విద్యార్థులకు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి బి.రవీందర్ ఆల్‌ఇన్‌వన్ స్టడీ మెటీరియల్‌ను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించేందుకు స్టడీ మెటీరియల్ ఉపయోగపడుతుందన్నారు. ప్రిన్సిపాల్ కె.కుమారస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

టీషర్టుల..

లింగాలఘణపురం: మండలంలోని క్లెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు చక్రపాణి ఉచితంగా టీషర్ట్స్ పంపిణీ చేశారు. ఎంఈఓ విష్ణుమూర్తి, కాంప్లెక్స్ హెచ్ఎం మల్లికార్జున్, ప్రధానోపాధ్యాయుడు చంద్రయ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఉప్పుగల్లులో..

జఫర్‌గఢ్: ఉప్పుగల్లు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఇదే పాఠశాల టీచర్ అనూజరాణి తల్లిదండ్రులు నాగోత్ బాలస్వామి-అల్వీనమ్మ విద్యార్థులకు రూ. 30 వేల విలువైన క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ బి.నర్సింహారావు, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్, హెచ్ఎం సాయికుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అధికారులను బెదిరించిన కేసులో వ్యక్తి రిమాండ్

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని రెవెన్యూ అధికారులను బెదిరించిన ఘటనలో ఓ వ్యక్తిని రిమాండ్ చేసినట్టు ఎస్సై దూదిమెట్ల నరేశ్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న తహసీల్దార్ మొయిసీన్, నాయబ్ తహసీల్దార్ శంకర్‌తోపాటు సిబ్బందిని ఇదే మండల కేంద్రానికి చెందిన శాడ శ్రీనివాస్ అనే వ్యక్తి మన ప్రగతి విలేకరినని బ్లాక్‌మెయిల్ చేస్తూ రూ.50 వేల పేపర్ యాడ్ ఇవ్వాలని బెదిరింపు చర్యలకు పాల్పడ్డాడు. విలేకరి పేరిట ఇంటి స్థలము తనకు కేటాయించాలనీ, శ్రీధర్ అనే వ్యక్తి జిరాక్స్ డబ్బాను తిరిగి ఎమ్మార్వో కార్యాలయంలో పునరుద్ధరించండం వంటి పనులు చేయకుంటే తన పత్రికలో లంచాల దందాకు పాల్పడుతున్నారని బెదిరించాడు. ఈ బెదిరింపులకు లొంగకపోవడంతో నిరాదరణమైన ఆరోపణలతో ఈ-పేపర్‌లో తహసీల్దార్ అధికారులు, సిబ్బంది పరువునకు భంగం కలిగించేలా వార్తలు పెట్టిన శ్రీనివాస్‌పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని నాయబ్ తహసీల్దార్ చుంచు శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. జనగామ కోర్టులో శ్రీనివాస్‌ను హాజరు పర్చగా రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై చెప్పారు.



పోలీసులతో శ్రీనివాస్

చెరువులు నింపడమే ధ్యేయం

మాజీ జెడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి

లింగాలఘణపురం: అశ్వరావుపల్లి రిజర్వాయర్ ప్రధాన కుడి కాలువ నుంచి మండలంలోని అన్ని చెరువులు నింపడమే ధ్యేయంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషి చేస్తున్నారని, త్వరలో రైతుల కలలు సాకారం అవుతాయని మాజీ జెడ్పీటీసీ గుడ వంశీధర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని 16 ఎల్ కాల్వ పనుల మరమ్మతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈ రవికుమార్‌తో కలిసి ఎక్కడెక్కడ అడ్డంకులు ఉన్నాయనే విషయాలను పూర్తి తెలుసుకుని త్వరగా పూర్తి చేయాలని కోరారు. అదేవిధంగా క్లెం, సిరిపురం, మాణిక్యాపురం, జీడికల్ గ్రామాల చెరువులకు కూడా నీరు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కీసర దిలీప్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు కొంత మంది పనిగట్టుకుని ఎమ్మెల్యే శ్రీహరిని విమర్శిస్తున్నారని, ఆయన విశ్వసనీయతను ఎవరు కొల్లగొట్టలేరని అన్నారు. దేవస్థాన చైర్మన్ మూర్తి, మార్కెట్ డైరెక్టర్ మోహన్, నాయకులు ప్రవీణ్, భాస్కర్, నాగేందర్, గణపతి, నాగరాజు, కుమార్, శ్రీనివాసురెడ్డి, విజయభాస్కర్ పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని సెయింట్ మేరీ పాఠశాల పక్కన పట్టపగలే ఇంటి తాళం పగులకొట్టి రూ.30 వేల నగదు, భూముల పత్రాలు చోరీ చేసిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వివరాలు.. గ్రామానికి చెందిన మేకల సోమిరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి తాళం వేసి వ్యవసాయ క్షేత్రానికి వెళ్లారు. మధ్యాహ్నం సమయంలో గుర్తు తెలియని దుండగులు ఇంటి వెనకాల ప్రహరీ దూకి గడ్డపారతో తాళం పగులకొట్టి ఇంట్లో దూరారు. బీరువా తాళం పగులకొట్టి అందులోని వస్తువులు చిందరవందర చేశారు. బీరువాలోని రూ.30 వేల నగదుతో పాటు విలువైన భూముల డ్యాక్యుమెంట్లు ఎత్తుకెళ్లారు. సాయంత్రం ఇంటికి చేరుకున్న సోమిరెడ్డి తాళం పగులకొట్టి ఉండటంతో ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాలోని నగదు, భూముల పత్రాలు లేక పోవడంతో చోరీ జరిగినట్లు గుర్తించి ఆందోళనకు గురయ్యాడు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు సోమిరెడ్డి ఇంటికి చేరుకొని దొంగతనం జరిగిన విధానాన్ని పరిశీలించారు.

సంక్షిప్త సమాచారం

అర్హులందరిని జాబితాలో చేర్చాలి

జనగామ రూరల్: ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో దరఖాస్తు చేసుకున్న అర్హులందరి పేర్లను చేర్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ రాజారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం పట్టణంలోని గోపాల్ రెడ్డి భవన్‌లో పట్టణ కార్యదర్శి సోప్పరి సోమయ్య అధ్యక్షతన నిర్వహించిన జిల్లా సమితి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిరులందరికి అందించాలన్నారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యురాలు పాతూరి సుగుణమ్మ, జిల్లా సహాయ కార్యదర్శులు ఆది సాయన్న, ఆకుల శ్రీనివాస్, కావటి యాదగిరి, రావుల సదానందం, జువారి రమేశ్ పాల్గొన్నారు.

అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలి

జనగామ రూరల్: జనగామ పట్టణంలోని హైదరాబాద్ హైవేపై అండర్ పాస్ బ్రిడ్జిని నిర్మించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రాజారెడ్డి డిమాండ్ చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహా దీక్షలు శనివారం రెండో రోజుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన దీక్షలో మాట్లాడారు. పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, పొట్ల శేఖర్, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్, బూడిది గోపి, సుంచు విజేందర్, ఎండీ అజారుద్దీన్ పాల్గొన్నారు.

వెంకటాద్రిపేటలో సంవిధాన్ గౌరవ్ అభియాన్

చిల్పూరు: మండలంలోని వెంకటాద్రిపేట గ్రామంలో శనివారం బీజేపీ దళిత మోర్చా మండల అధ్యక్షుడు కందుకూరి రజనీకర్ ఆధ్వర్యంలో సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బాల్నె శ్రీనివాస్‌గౌడ్, అధికార ప్రతినిధి తోకల సంపత్‌రెడ్డి, కాదుగాయ రమేష్, బ్రహ్మచారి, సుధాకర్, శ్రీనివాస్ రాజమౌళి, జితేందర్, రజనీకాంత్, అనీల్, రానాదీప్ పాల్గొన్నారు.

గోశాలకు పశువుల తరలింపు

లింగాలఘణపురం: మండలంలోని జీడికల్ నుంచి శనివారం అక్రమంగా హైదరాబాద్‌లోని కబేళాలకు తరలిస్తున్న 8 ఆవులు, 9 కోడెలను పట్టుకుని పాలకుర్తి గోశాలకు పంపినట్లు ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపారు. జీడికల్‌కు చెందిన వారాల కరుణాకర్‌తో పాటు హరి, షకీల్ అనే ముగ్గురు వ్యక్తులు అక్రమంగా వాటిని తరలించేందుకు సిద్ధం అవుతుండగా విశ్వసనీయ సమాచారం మేరకు పట్టుకుని గోపాశాలకు తరలించినట్లు ఎస్సై వివరించారు.

'గ్రామసభల పేరుతో మోసం'

పాలకుర్తి టౌన్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల పేరుతో మోసం చేసిందని, మరో సారి మోసం చేసేందుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్ల కోసం గ్రామసభలు నిర్వహించిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత నాలుగు రోజుల పాటు నిర్వహించిన గ్రామసభల్లో సంక్షేమ పథకాలు అర్హులకు కాకుండా అనర్హులకు అందించడానికేనని అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లయ్య, సొసైటీ చైర్మన్ అశోక్‌రెడ్డి, కర్ణాకర్‌రెడ్డి, గణేష్, మామిండ్ల శోభన్‌బాబు, పసుల వెంకటేష్, ఎండీ రాజ్‌మహ్మద్, సురేష్‌నాయక్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు మార్గ నిర్దేశకులు

బచ్చన్నపేట: విద్యార్థులకు ఉపాధ్యాయులు మార్గ నిర్దేశకులని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కొల్ల మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సెకండరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పీఆర్‌టీయూ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా రిటైర్డ్ హెచ్ఎం కొక్కు ప్రభాకర్ నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ బుక్స్, డైరీలను అందించారు. జిల్లా కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి, ఎంఈఓ వెంకట్‌రెడ్డి, హెచ్ఎంలు వెంకట్‌రెడ్డి, చంద్రశేఖర్, బాలకిషన్, మూర్తి, రామచంద్రం, నరేంద్రచారి, రవీందర్‌రెడ్డి, సోమన్న పాల్గొన్నారు.

పరామర్శ

దేవరుప్పుల: ముండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు బొందుగుల యాకయ్య తల్లి మల్లమ్మ శనివారం మృతి చెందింది. కాగా, విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గ్రామానికి చేరుకుని మల్లమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. సుందర్‌రామిరెడ్డి, దయాకర్, రవి, మల్లేషమ్, సోమయ్య తదితరులు ఉన్నారు.